




ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం, ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

# భారీగా పెరిగిన వ్యవసాయ డిగ్రీ కోర్సుల సీట్లు...

## భారీగా తగ్గిన ఫీజులు

### గుర్తింపు లేని ప్రైవేటు సంస్థలలో చేరి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### అగ్రి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్, అక్టోబరు21(నమస్తే ఉదయం) :** 2024- 25 విద్యా సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కోటా కింద అదనంగా 200 సీట్లను బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో పెంచుతున్నట్లు ఇటీవలే వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతిగా బాధ్యత లు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. ప్రస్తుతం సాధారణ కేటగిరీలో 615 సీట్లు, ప్రత్యేక ఫీజుతో 227 సీట్లు ఉన్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరంలో వాటికి అదనంగా పెంచిన ఈ 200 సీట్లని ఈ కౌన్సిలింగ్ ద్వారానే భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**రూ.5లక్షల ఫీజు తగ్గింపు:**

ప్రత్యేక కోటా లో ఉన్న బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సు కు నాలుగు సంవత్సరాలకి కలిపి మొత్తం రూ.10 లక్షలు కాగా. దానిని రూ. 5 లక్షలకు తగ్గించినట్లు డాక్టర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

ప్రవేశ సమయంలో ఒకేసారి రూ.3 లక్షలు చెల్లించాల్సి ఉండగా.. దానిని కూడా రూ.65 వేలు మాత్రమే చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇది విద్యార్థులకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకు సాధారణ సీట్ల ప్రవేశాల కోసం మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తయిందన్నారు. విద్యార్థుల నుంచి ముఖ్యంగా గ్రామీణ విద్యార్థుల నుంచి అనూహ్యంగా డిమాండ్ పెరగడాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

**అనుమతి లేని కళాశాలలో చేరవద్దు :**

వ్యవసాయ విద్యకు పెరుగుతున్న డిమాండ్ ను ఆసరాగా తీసుకొని సాంకేతికపరమైన గుర్తింపులేని కొన్ని ప్రైవేటు సంస్థలు లక్షలకు లక్షల రూపాయలు ఫీజులు పెట్టి లేనిపోని మాయమాటలు చెప్పి విద్యార్థులను ఆకర్షిస్తున్నారనీ అలాంటి కాలేజీ లలో చేరవద్దని డాక్టర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

వ్యవసాయ డిగ్రీ కోర్సును నడపడానికి కావలసిన కనీస వసతులు, సిబ్బంది కూడా లేకపోయినా కొన్ని ప్రైవేటు సంస్థలు వ్యవసాయ విద్యకు పెరుగుతున్న డిమాండ్ ను ఒక వ్యాపారంగా మార్చుకుని దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులని వారి తల్లిదండ్రులు ఇలాంటి గుర్తింపు లేని ప్రైవేటు సంస్థలలో చేర్చి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేయవద్దని ప్రొఫెసర్ జానయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాలను , విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని అదనంగా సీట్లు పెంచాలని సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్ణయించామన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా నైపుణ్యంతో కూడిన వ్యవసాయ పట్టభద్రుల సంఖ్య గణనీయంగా అవసరం పడనున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ప్రవేశపెడుతున్న వివిధ కోర్సుల తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకి సంబంధించిన స్వల్పకాలిక కోర్సులను కూడా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రవేశపెట్టనున్నట్లు ప్రొఫెసర్ జానయ్య తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో ప్రస్తుతం వ్యవసాయ కళాశాలలు లేని నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో కూడా నూతనంగా వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు ఉపకులపతి తెలిపారు. అదనంగా పెంచుతున్న సీట్ల వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్ లో రెండు మూడు రోజుల్లో ఉంచనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య సూచించారు.

# ట్రంపెట్ రోడ్డు పక్కన విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు



## 200 గజాలలో ఏడంతస్తుల భవనాలు.

## పార్కింగ్ స్థలం లేదు. డ్రైనేజీ పైప్ లైన్ లేదు.

## రోడ్డుపై సెడ్ బ్యాక్ లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు...

## నిద్రమత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు.

**శంషాబాద్ అక్టోబర్ 21(నమస్తే ఉదయం):** శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి వచ్చే ట్రంపెట్ రోడ్డు పక్కన సామ ఎన్ క్లేవ్ వెళ్లే దారిలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి శంషాబాద్ మధురానగర్ వైపుకు వెళ్లేందుకు ఉన్న రోడ్డులో సెట్ బ్యాక్ లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అసలే ఆ రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఓ వాహనం వస్తే మరో వాహనం వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్నది. ఇలాంటి రోడ్డులో కేవలం 200 చదరపు గజాలలో ఏడంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. జీవో నెంబర్ 111 అమల్లో ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణదారులు దానిని బేఖాతరు చేస్తూ హెూటల్లు లాడ్జిల నిర్మాణాలను చేపడుతున్నారు. కనీసం పార్కింగ్ స్థలం కూడా లేకుండ విచ్చలవిడిగా నిర్మాణాలు సాగుతున్నాయి. ఓవైపు ట్రిబుల్ వన్ జీవోలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే హెచ్చరిస్తున్న ఇటు మునిసిపల్ అధికారులు కానీ అటు అక్రమ నిర్మాణాలు కానీ ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్న వీరిలో ఏ మాత్రం చలనం కనిపించడం లేదు.

కనీసం ద్విచక్ర వాహనాలు పార్కు చేసే స్థలాన్ని కూడా పార్కింగ్కు వదలకుండ 7 8 అంతస్తులు నిర్మిస్తూ ఉండడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి భవనాలపై హైడ్రా అధికారులు దృష్టి సారిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలుగుతాయని అంటున్నారు.



# క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అధ్యయనంపై అవగాహన

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(నమస్తే ఉదయం):** క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అధ్యయనం, అమలు తీరుపై అవగాహన పెంపొందించుకునేందుకు MCR HRD ఇనిస్టిట్యూట్ నుండి జిల్లాకు వచ్చేసిన 25 మంది శిక్షణ అధికారులైన ఆల్ ఇండియా సర్వీసెస్ (ఏఐఎస్),సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సీసీఎస్) అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా భౌగోళిక స్థితి, నియోజకవర్గాలు, మండలాలు, పట్టు చీరలు, అలంపూర్ ఆలయం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, చారిత్రక కోటల వంటి ముఖ్యాంశాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, చేపట్టే కార్యక్రమాలపై వివరించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించుకుని అవగాహన పొందాలని వారిని సూచించారు. 25 శిక్షణాధారుల కోసం5 గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో వీరి కోసం అధికారులకు కేటాయించడం జరిగింది అని తెలిపారు. ధరూర్ మండలానికి ఉప్పేర్ గ్రామం, మనోపాడ్ మండలానికి కల్ కుంట్ల గ్రామం, ఇటిక్యాల మండలానికి కోదండ పురం, మల్దకల్ మండలానికి పెద్దతాండ, ఉండవెల్లి మండలానికి



బస్వాపూర్ గ్రామంతో పాటు గద్వాల్, అలంపూర్ మునిసిపాలిటీలను కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామలలో పరిశీలన కొరకు మండల పరిషత్ అధికారులు,తహసీల్దార్లు, ఎస్.హెచ్.ఓ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. శిక్షణకు వచ్చిన అధికారులంతా అక్టోబర్ 21 నుండి 28 వరకు నిర్దేశించిన షెడ్యూల్కి అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, ట్రైనీ ఆల్ ఇండియా సర్వీసెస్ (ఏఐఎస్), సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సీసీఎస్) అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రాణిపేటతాండలో నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి

# నూతన హనుమాన్ ఆలయం నిర్మించిన రాణి పేట తాండా వాసులు

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి

**కొత్తకోట, అక్టోబర్ 21(నమస్తే ఉదయం):** కొత్తకోట మండలంలోని రాణి పేట తాండలో తాండవాసులు నూతన హనుమాన్ ఆలయాన్ని నిర్మించారు. సోమ వారం ఈ ఆలయ ప్రారంభోత్సవానికి మాజీ సి డి సి చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాణిపేట సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ యాదవ్ , 11వ వార్డు బి ఆర్ ఎస్ ఇంచార్జ్ అయ్యన్న, అనంతరం ఆలయ ఆవరణలో ద్వజా స్తంభానికి భూమి పూజ కార్యక్రమం ,ఊరి బొడ్రాయి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు లాలు,గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి


**కొత్తకోట,అక్టోబర్21(నమస్తే ఉదయం):** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించడంలో భాగంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోమవారం కనిమెట్ట గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీ వెయ్యడం జరిగిందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి , 21, సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని, పిల్లలని బడికి మాన్పించి పనిలో ఉంచినట్లు అయితే బాలకార్మిక చట్ట కింద కేసు నమోదు చేయడం జరుగు తుందని అలాగే




బాల్యవివాహాలు చేసిన కూడ చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆర్, డి, ఎస్ సోషల్ మోబిలిజర్ హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైసర్ సబిత, అంగన్వాడీ టీచర్స్ తిరుమలేశ్వరి, సువర్ణ, దీపికా, స్కూల్ హెడ్ మాస్టర్ లక్ష్మణ, ఉమెన్ హబ్ టీం సభ్యులు శ్రీవాణి, సలోమీ, గ్రామ పోలీస్ అధికారి కృష్ణ, గ్రామ బాలల పరిరక్షణ కమీటీ మెంబర్స్, చైర్పర్సన్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ అఖిల్ గారు, కన్వీనర్లు గా అంగన్వాడీ టీచర్లు తిరుమలేశ్వరి, సువర్ణ, దీపికా ఇంచార్జి హెచ్ఎం లక్ష్మన్ ను ఎంపిక చెయ్యడం జరిగిందని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అధికారులు

**కొత్తకోట, అక్టోబర్ 21(నమస్తే ఉదయం):** జి.పి వెంకటస్వామి రిటైర్డ్ జిల్లా షెడ్యూల్ కుల అభివృద్ధి శాఖ అధికారి సోదరుని కుమార్తె పవిత్ర, శివశంకర్, మహబూబ్ నగర్ జిల్లా ఎస్,ఎల్,ఎన్ ఫంక్షనల్ గార్డెన్లో సోమవారం రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ



దించిన జిల్లా షెడ్యూల్ కులాల రిటైర్డ్ అధికారి జిపి వెంకటస్వామి, సీనియర్ హెచ్, డబ్ల్యూ,ఓ రాధాకృష్ణ, హెచ్, డబ్ల్యూ, ఓ, జె.బెనర్జీ, ఎం. సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు రమేష్, వీరితో పాటు డ్రైవర్ నజీర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆయుష్మాన్ భారత్ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తకోట, అక్టోబర్ 21(నమస్తే ఉదయం):** రామంజాపూర్ గ్రామంలో సోమవారం సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయ మహావిద్యాలయ (తార్నాక సికింద్రాబాద్)కాలేజ్ 14 మంది స్టూడెంట్స్ మూడు మంది ఉపాధ్యాయులు రెండు నాన్ టీచింగ్ స్టాఫ్ కలిసి మన గ్రామ




యువకులతో గ్రామలో అండర్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం ఉన్నత్ భారత్ అభియాన్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం నుంచి హౌస్ హెూల్డ్ సర్వే అన్నది జరిగింది. ఈ హౌస్ హెూల్డ్ సర్వేలో ప్రతి ఇంటింటికి వెళ్లి వాళ్ళ ప్రాబ్లమ్స్ ఫ్యామిలీ డీటెయిల్స్ కంప్లీట్ హౌస్ హెూల్డ్ డిటేల్స్ అన్నది తీసుకున్నాం. సో ఇది తీసుకోవడం వల్ల రామానుజన్ గ్రామంలో ఎలాంటి వసతులు కల్పిస్తే గ్రామం అభివృద్ధి జరుగుతుంది అన్నదానికి తోడ్పాటు జరుగుతుంది పంచాయతీ సెక్రెటరీ నాగరాజ్ గ్రామ యువకులు పుంజాల మహేష్ కుమార్ వడ్ల అనిల్ గొల్లపల్లి శ్రీశైలం లోకేష్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు

